పెండింగ్‌లేని మిల్లులకే ధాన్యం

- మిల్లర్లు పెండింగ్ బియ్యాన్ని అందించకుంటే క్రిమినల్ కేసులు

కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 3 : గడువులోకి పెండింగ్ లేకుండా బియ్యాన్ని సరఫరా చేసిన మిల్లులకే ఈ సీజన్‌లో ధాన్యాన్ని అందించాలని, గడువులోకి మిగతా మిల్లులు బియ్యాన్ని అందించకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ సంతోష్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డితో కలిసి రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. 2021-22-23 సంవత్సరాలకు సంబంధించి యాసంగి సీజన్ ఎఫ్‌సీఐ గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వని మిల్లర్లు 25శాతం పెనాల్టీతో వచ్చే జనవరి 16వ తేదీలో చెల్లించకుంటే మిలర్లపై క్రిమినల్ కేసులు తప్పవన్నారు. నియోజకవర్గంలో 42మిల్లులు దాదాపు రూ.22 కోట్ల విలువ గల బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి చెడ్డపేరు రాకుండా మిల్లర్లు నిర్ణీత గడువులోగా 2021 సంవత్సరం నుంచి ఉన్న బకాయిలను పెనాల్టీతోపాటు బియ్యాన్ని అందించాలని సూచించారు. గడువులోగా అందించకుంటే అట్టి మిల్లర్లపై ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు కావల్సి ఉంటుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, నియోజకవర్గంలోని రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.

వరిని తక్కువ రేట్‌కు అమ్ముకోవద్దు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబరు 3 : వరిని తక్కువ రేట్‌కు అమ్ముకోవద్దని రైతులకు కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. మండలంలోని వనపట్ల గ్రామ రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్వాహకులుకు పలుసూచనలు చేశారు. రైతులు తొందరపడి ప్రైవేట్ వ్యక్తులకు వరి అమ్మి నష్టపోవద్దని చెప్పారు. కార్యక్రమంలో ఆయన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి, డిసెంబర్ 3 : ప్రజాపాలన సంబురాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ర్యాలీని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ మహిళాసంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం, కమిషనర్ మహ్మద్‌షేక్ పాల్గొన్నారు.

గురుకులాలను పట్టించుకోని ప్రభుత్వం

స్టోర్ రూంను పరిశీలిస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్ విద్యార్థి నాయకుల గురుకులాలబాట

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 3 : వరుస ఘటనలు జరుగుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని జిల్లా బీఆర్‌ఎస్వీ నాయకులు అన్నారు. మంగళవారం గురుకులాల పాఠశాలలో జరుగుతున్న ఘటనలపై పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ బీసీ గురుకుల పాఠశాలలో తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి నవీన్‌రెడ్డి, శేఖర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుకులలో వరుసగా మరణాలు జరుగుతున్నా ఆహారం కల్తీఅవుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఇంకా కొత్తగా మురిపెంపోలేదని పాలనపై పట్టు కోల్పోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని వారు ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికి నాడు ఆదర్శంగా నిలిచాయని వారు గుర్తు చేశారు కాస్మొటిక్ సామగ్రి, దుప్పట్లు సరిగ్గాలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూర్బాను తనిఖీ చేసిన బీఆర్‌ఎస్వీ నాయకులు

కూరగాయలను పరిశీలిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 3 : నడింపల్లి కస్తూర్బా పాఠశాలను మంగళవారం బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొర్రవంశీనాయక్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. వంటగది, భోజనశాలను పరిశీలించారు.విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్‌వో కుసుమాకుమారిని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం గురుకులాల నిర్వహణ ప్రణాళికబద్ధంగాచేసిందని, కాంగ్రెస్ గాలికి వదిలివేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు రాకేశ్, రాజు, రాజేశ్, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

సొంతజిల్లాలకు బదిలీచేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 3 : జీవో నెంబర్ 317తో గతంలో నష్టపోయిన ఉద్యోగులందరిని స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీ చేయాలని పంచాయతీరాజ్ మిషన్‌భగీరథ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రేవంత్, గణేశ్‌లు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి హామీమేరకు 317జీవోతో నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలన్నారు.

గురుకులం సందర్శన

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 3 : గురుకులాల్లో అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో మనోహర్ అన్నారు. ఎస్సీ బాలికల పాఠశాలను సందర్శించారు. వంటగదులు, మరుగుదొడ్లు, స్టోర్‌రూంలను తనిఖీ చేశారు.

Government of Telangana :: Panchayat Raj Engineering Department
OFFICE OF THE DISTRICT PANCHAYATHRAJ ENGINEER, PIU.DIVISION, NAGARKURNOOL
Chit Short Tender Notices DB/ATO/04/2024-25, Date:29-11-2024

Sl.No.	Mandal	Name of the work	Name of the grant	Estimated Cost (Rs. in lakhs)	Re marks
1.	Kollapur	Package No.01: Compressing (02) works (1) Fabrication & fixing of Pre-Cast toilets block cabins near VIP Pushkar ghat in Somasila (V) of Kollapur (M) E/c: 5.00 Lakhs (2) (2) Water Supply for (02) Toilet blocks near VIP Pushkar ghat in Somasila (V) of Kollapur (M) : 5.00 Lakhs	DMFT	10.00	
2.	Kollapur	Package No.02: Compressing (02) works (1) Fabrication & fixing of Pre-Cast toilet block cabins near General Pushkar ghat in Somasila (V) of Kollapur (M) E/c: 5.00 Lakhs (2) (2) Water Supply for (02) Toilet blocks near General Pushkar ghat in Somasila (V) of Kollapur (M) : 5.00 Lakhs	DMFT	10.00	
3.	Bijinepally	BT on R/F Palem to ZP Road Waddeman via Khanapur (ODR) of Bijinepally (M)	FDR	8.50	ST Reserved

Last date for receipt of application : 05-12-2024 upto 5.00PM
Issue of Tender Shedules : 05-12-2024 upto 5.00PM
The Tenders will be received 06-12-2024 upto 3.00PM
Opening of Tenders : 06-12-2024 upto 3.30PM
Cost of Tender Shedules Rs.1500/- in favour of DPRE PIU.DIVN.NGL
Cost of 1% EMD in favour of DPRE PIU.DIVN. Nagarkurnool
Further details can be obtained for Dist. Panchayath Raj Engineer PIU Division, Nagarkurnool, Nagarkurnool District.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, ANANTHA SREENIVAS, S/o. Anantha Kistaiah, R/o. 20-41, Kosgi, Behind Bus Stand, Mahabubnagar, TS-509 339. Changed My Name as ANANTHA SRINIVAS, S/o. Anantha Kistaiah.

NT-326839

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వైకల్యం శరీరానికే.. సంకల్పానికి కాదు

దివ్యాంగులకు మెమొంటోలను అందజేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

- కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి
- ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 3 : దివ్యాంగులు మనోధైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని, అభివృద్ధి పూర్తిస్థాయిలో అండగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డిలు అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రం సాయిగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇద్దరు దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లను రాష్ట్ర, జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల్లో మొదటి, రెండోస్థానాల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అంతకుముందు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సమావేశంలో జిల్లా డీడబ్ల్యూవో రాజేశ్వరి, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష అభియాన్ కో ఆర్డినేటర్ వెంకటయ్య, జిల్లా క్రీడల అధికారి సీతారాంనాయక్, రాష్ట్ర, జిల్లా స్థాయి దివ్యాంగ నాయకులు కందనూరు నిరంజన్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, డిసెంబర్ 3 : మండలంలో ప్రపంచ దివ్యాంగుల ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో విద్యావనరుల కేంద్రం ఆవరణలో ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం విజయ్‌మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో బాలకిషన్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ రాఘవేందర్, జైపాల్, ఏపీఎం రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులకు కృషి చేయాలి

లింగాల, డిసెంబర్ 3 : దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సును ప్రోత్సహించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. ప్రపంచదివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 3 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలో వివిధ గ్రామాల్లో నుంచి వచ్చిన విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి బహుమతులను అందజేశారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, డిసెంబర్ 3 : మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఈడీ ఆధ్వర్యంలో స్థానిక సీపీఎస్ పాఠశాలలో దివ్యాంగుల చిన్నారులు, వారి తల్లిదండ్రులతో ఎంఈవో సత్యనారాయణశెట్టి, ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వాణి తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 3 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో శ్రీవాణి విద్యానికేతన్‌లో దివ్యాంగుల దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకుడు రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జమీల్, అహ్మద్‌ఖాన్, వెంకటస్వామి, జావేద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 3 : ప్రపంచ దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఎంఈవో జీవన్‌కుమార్ అందజేశారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, శ్రీనివాసమూర్తి, బిచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్ : బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

లింగాలలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

అచ్చంపేటలో బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

పెద్దకొత్తపల్లిలో బహుమతులను ఇస్తున్న ఎంఈవో

శ్రీకాంతాచారి త్యాగంతోనే తెలంగాణ

పెద్దకొత్తపల్లిలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 3 : మలిదశ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి పాత్ర కీలకమైనదని మాజీ ఎంపీటీసీ సభ్యుడు నరసింహ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్యఉన్నారు.

లింగాలలో..

లింగాల, డిసెంబర్ 3 : అమరుడైన శ్రీకాంతాచారికి మంగళవారం మండల విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు మురహరి మాట్లాడారు. కార్యక్రమంలో కృష్ణచారి,రాజయ్య, రాజులు, దేవేందర్, దేవయ్య, పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 3 : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలిప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతాచారి వర్ధంతిని మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీఎంపీటీసీ లింగం, మండల నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, ఆర్కేగౌడ్, హనుమంతు, గంగాధర్, నారాయణ, శేఖర్, రవి, సైదులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, డిసెంబర్ 3 : మండలకేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం రాత్రి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమనాథ్, బీఆర్‌ఎస్ యువజనఅధ్యక్షుడు రాజు, నాగరాజు, నరేశ్, రాముడు, సాయిబాబు, మహేశ్, రాంప్రసాద్, శివ, రమేశ్, బాలస్వామి, రాజు, విష్ణు ఉన్నారు.

లింగాలలో...

వెల్దండ మండల కేంద్రంలో..

కోడేరులో కొవ్వొత్తులతో బీఆర్‌ఎస్ నాయకుల

అంజన్న బ్రహ్మోత్సవాలకు సీఎం ఆహ్వానం

సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న ఆలయకమిటీ

అమ్రాబాద్, డిసెంబర్ 3 : నల్లమల ప్రాంతం పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో వెలసిన పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఆలయ కమిటీచైర్మన్ రాములునాయక్, ఆలయ అర్చకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు మంగళవారం ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రంగాచారి, ఆలయ అర్చకులు వీరయ్యశాస్త్రి, రఘు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందజేస్తాం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 3 : నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఆవరణలో వివిధ సంఘాలకు రూ.3కోట్ల85లక్షల90వేల రుణాలకు చెక్కును అందజేశారు. త్వరలో జిల్లాకేంద్రంలో 550పడకల ప్రభుత్వ దవాఖానకు శంఖుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

లింగాల, డిసెంబర్ 3 : విద్యార్థులలో దాగి ఉన్న సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

తాడూరు, డిసెంబర్ 3 : మండల పీహెచ్‌సీలో మంగళవారం అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి, సిబ్బంది డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

సగరసంఘం కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 3 : ప్రభుత్వం సాగర్‌ల సమస్యలను పరిష్కరించాలని సాగర్‌ల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇవ్వాలని సాగర్‌ల సంఘం కమిటీ నాయకులు యాదగిరి అన్నారు. మంగళవారం జిల్లా సాగర్ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షులుగా సాయిప్రకాశ్, చిత్రనాథ్ తదితరులను ఎన్నుకున్నారు.

హిందువులపై దాడులకు నిరసన

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 3 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. కాషాయజెండాలను చేతబట్టి స్థానిక పాత మార్కెట్‌యార్డు శివాలయం నుంచి ర్యాలీ కొనసాగింది. ప్రధానకూడలి అంబేద్కర్ చౌరస్తాలో పెద్దసంఖ్యలో హిందువులు హాజరై మానవహారం నిర్వహించారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 3 : బంగ్లాదేశ్‌లో మైనార్టీగా ఉన్న హిందువులపై దాడులు జరుగుతున్న దేశంలో మైనార్టీలపై ప్రేమ చూపే ఏ రాజకీయ పార్టీ ఖండించకపోవడం సిగ్గుచేటని భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ పురేందర్ అన్నారు. కార్యక్రమంలో మహేష్, రవి, భాను, శివ పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 3 : మండలంలోని మారేమాన్‌దిన్నెకు చెందిన శ్రీహరిరావు సోమవారం అర్ధరాత్రి ఆదిరాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఘటనకు సంబంధించి క్షతగ్రాతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం వ్యక్తిగత పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లి తిరిగి మధ్యరాత్రి స్వగ్రామానికి వస్తుండగా, ఆదిరాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెనవద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో శ్రీహరికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదు.

ఆన్‌లైన్ నమోదు పూర్తి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 3 : మండలంలోని గ్రామపంచాయితీల్లో గత నెల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు అన్ని ఆన్‌లైన్‌లో పూర్తిగా నమోదు చేసినట్లు ఎంపీడీవో వెంకట్రామలు మంగళవారం తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో మండలంలో 11,576 ఇండ్లలో ప్రజలనుంచి వివరాలు సేకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీశైల మల్లన్న దర్శనాల్లో మార్పులు

శ్రీశైలం డిసెంబర్ 3 : శ్రీశైల మహా క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతుండటంతో దర్శన విధానాల్లో కీలక మార్పులు చేస్తున్నట్లు ఈవో చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ రద్దీ రోజుల్లో మల్లన్న దర్శన భాగ్యం అందరికీ ఒకేలా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా వారాంతపు రోజులు, ప్రభుత్వ సెలవుదినాలు, వైదిక కమిటీ సూచించిన ప్రత్యేక పర్వదినాలు, మహోత్సవాల సమయంలో గర్భాలయ అభిషేకాలు, స్పర్శ దర్శనాలు, శ్రీచక్ర కుంకుమార్చనలతోపాటు ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ, ప్రదోషకాల సేవలను కూడా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా శ్రీవృద్ధ మల్లికార్జునస్వామికి జరిపించే అభిషేకాలు, బిల్వార్చనలు యధావిధిగా నిర్వహించబడుతాయని అన్నారు. వారాంతపు సెలవుల్లో రోజుకు సుమారు 40 వేల మంది భక్తులకు పైగా స్వామి అమ్మవార్లను దర్శించుకొంటుండగా మహాశివరాత్రి, ఉగాది బ్రహ్మోత్సవాల్లో రోజుకు లక్ష మందికి పైగా భక్తులు క్షేత్రానికి వచ్చి వెళ్తున్నట్లు తెలిపారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

తాడూరు, డిసెంబర్ 3 : సీపీఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెలా 14, 15వ తేదీల్లో అచ్చంపేటలో మహాసభలు నిర్వహిస్తామపన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కాశన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఊర్కొండ, డిసెంబర్ 3 : ఊర్కొండపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పశువైద్య విశ్వవిద్యాలయం ఆచార్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉచితమెగాక్యాంప్ నిర్వహించారు. నెస్ ప్రోగ్రాంలో భాగంగా మండల పశువైద్యాధికారి రాజేశ్‌కుమార్, ట్రైనింగ్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా నుంచి బియ్యం స్వాహా

పట్టుకున్న గ్రామస్తులు

ఆటోలో తరలిస్తున్న కస్తూర్బా పాఠశాల బియ్యం

బిజినేపల్లి, డిసెంబర్ 3 : మండల కేంద్రం సమీపంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం నుంచి మంగళవారం విద్యార్థులకు వండిపెట్టే బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా వట్టెం గ్రామస్తులు పట్టుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మంగనూర్‌కు చెందిన ఓ వ్యక్తి ప్రతినిత్యం లాగానే పారవేసిన భోజనాన్ని పందుల ఆహారం కోసం తీసుకెళ్తున్న వాహనంలోనే సుమారు క్వింటాకు పైగా బియ్యాన్ని తరలిస్తున్నారు. ఈ క్రమంలో గమనించిన స్థానికులు వాహనాన్ని అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలిసిన ఇన్‌చార్జి ఎంఈవో రఘునందశర్మ పాఠశాలను సందర్శించి తనిఖీ నిర్వహించారు. బియ్యాన్ని తిరిగి పాఠశాలకు తెప్పించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై ఎస్‌వో నాగలక్ష్మి వివరణ కోరగా, బియ్యం పాడైనందువల్లే చెత్తతో ఉండడం వల్ల చెత్త తీసుకెళ్లే వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామన్నారు.

ప్రీమియర్ షో పేరుతో టికెట్ల ధరలు పెంచొద్దు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 3 : భారీ బడ్జెట్‌తో సినిమాలు నిర్మిస్తూ ప్రీమియర్ షో పేరుతో టికెట్ ధరలు పెంచొద్దని డీవైఎఫ్‌ఐ జిల్లానాయకులు నాగపూర్ మధు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 5న పుష్ప-2 రిలీజ్ అవుతుందని, భారీ బడ్జెట్‌తో నిర్మించామని ముందుగానే డిసెంబర్4న ప్రీమియర్‌షో పేరుతో టికెట్ ధరలు 800రూ.కు పెంచడాన్ని ప్రభుత్వం అనుమతించడం సరికాదని విమర్శించారు. ధరలు పెంచేందుకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివ, మహేశ్, సుల్తాన్, రాజు, మల్లేశ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంషుద్దీన్

చారకొండ, డిసెంబర్ 3 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శంషుద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నిత్యం ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పొద్దన్నారు. కార్యక్రమంలో హెడ్‌సీ తిరుమలరావు, పీసీలు పాల్గొన్నారు.

సీఎం కప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

అమ్రాబాద్, డిసెంబర్ 3 : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో సీఎం కప్ ఆటల పోటీలను గ్రామ, మండలస్థాయిలో మండలకమిటీల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు జిల్లా అధికారులు ఆదేశించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొనేవారు 2005 వ సంవత్సరంలో పుట్టినవారు సీనియర్లుగా 2007 వ సంవత్సరంలో పుట్టినవారు జూనియర్లుగా పోటీల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు నేడు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన వారు మండలస్థాయిలో ఆడతారని మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి అనంతరం రాష్ట్రస్థాయిలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందన్నారు.